
సాక్షి
వైఎస్ఆర్ జిల్లా

మంగళవారం । 12 । మార్చి । 2024



రంజాన్ వేళలు

	ఇఫ్తార్ మంగళ (సా॥)	సహర్ బుధ (ఉ॥)
కడప	6.29	5.09
ప్రొద్దుటూరు	6.31	5.13
పులివెందుల	6.32	5.04



ముగిసిన బాడీబిల్డింగ్ పోటీలు

కడప నగరంలోని నేకనామ్ కళాక్షేత్రంలో నిర్వహించిన షంషీరుద్దీన్ స్మారక 1వ రాయల సీమస్థాయి బాడీబిల్డింగ్ పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి

- 8లో

గరిష్టం/కనిష్టం
29.9 /21.6

వాతావరణం

జిల్లాలో సోమవారం 23.8 - 37.5 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 5.0 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.

- కడప అగ్రికల్చర్

పుట్టిన గడ్డపై మమకారం..
ప్రగతికి సహకారం



వైఎస్సార్ మెమోరియల్ పార్కు వద్ద కళాకృతులు



ఆదిత్యబిర్లా గార్మెంట్స్‌లో మహిళను వివరాలు అడుగుతున్న సీఎం



వైఎస్సార్ మెమోరియల్ పార్కు వద్ద...



మహాత్మాగాంధీ విగ్రహానికి సీఎం పుష్పాంజలి



వైఎస్సార్ సర్వజన ఆసుపత్రి వద్ద అధికారులు, నాయకులతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



బనానా ప్రాసెసింగ్ యూనిట్‌ను పరిశీలిస్తున్న సీఎం



జయమ్మ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద...



జయమ్మ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద వృద్ధులను పలకరిస్తూ...



అభిమాన నాయకుని కోసం వేచి చూస్తున్న ప్రజలు

- పులివెందులలో బిజీబిజీగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- రూ.861.84 కోట్లతో చేపట్టిన నిర్మాణాలు ప్రారంభం

పులివెందుల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ జిల్లా పులివెందుల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు నిర్వహిస్తూ సోమవారం బిజీబిజీగా గడిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులను ఆత్మీయంగా పలకరిస్తూ పేరుపేరునా యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. దారిపొడవునా తన కోసం వేచిచూస్తున్న ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. సీఎం పర్యటన పులివెందులలోని నాయకులు, అభిమానులు, ప్రజలకు ఉత్సాహాన్ని నింపింది.

అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనంగా పులివెందుల...

అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనంగా పులివెందులను తీర్చిదిద్దనున్నట్లు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పుట్టిన గడ్డపై ఉన్న మమకారం ఎప్పటికీ తరగదని, నిరంతరం అభివృద్ధి కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో రూ.861.84 కోట్లతో చేపట్టిన పలు నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేశారు. రూ.500 కోట్లుతో డాక్టర్ వైఎస్సార్ ప్రభుత్వ మెడికల్ కళాశాలను నెలకొల్పారు. అరటి రైతులకు ఉపయోగకరమైన బనానా ప్రాసెసింగ్ యూనిట్ రూ.20.15కోట్లతో నిర్మించారు. పులివెందులలో 2.79 ఎకరాల్లో రూ.38.15 కోట్లతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ మినీ సెక్రెటేరియేట్ కాంప్లెక్స్ భవనాన్ని సీఎం ప్రారంభించారు.

మహాత్మగాంధీ, వైఎస్సార్ విగ్రహాల ఆవిష్కరణ...

పులివెందుల మోడల్ టౌన్ ప్రాజెక్టులో భాగంగా పట్టణ నడిఒడ్డున రూ.80లక్షలతో నిర్మించిన గాంధీ జంక్షన్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సర్కిల్‌లో అత్యంత సుందరంగా మహాత్మాగాంధీ విగ్రహం ఏర్పాటు చేశారు. మరో రూ.70లక్షలతో వైఎస్సార్ జంక్షన్ నెలకొల్పారు. డాక్టర్ వైఎస్సార్ విగ్రహాన్ని ఆకర్షనీయంగా తీర్చిదిద్దారు. పులివెందుల మోడల్ టౌన్ ప్రాజెక్టులో భాగంగా రూ.65.99కోట్లతో 100 ఎకరాల్లో ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ అద్భుతంగా దర్శనమిస్తోంది. పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా రూ.175కోట్ల పెట్టుబడితో నెలకొల్పిన ఆదిత్య-బిర్లా గార్మెంట్స్ యూనిట్‌ను సీఎం ప్రారంభించారు. ఇడుపులపాయ ఎస్టేట్‌లో రూ.39.13 కోట్లతో 16 ఎకరాల్లో నిర్మించిన డాక్టర వైఎస్సార్ మెమోరియల్ పార్క్‌ను జాతికి అంకితం చేశారు.

అదే వినయం...అదే ఆప్యాయత...

పులివెందుల గడ్డపై కాలుమోపిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇక్కడి ప్రజానీకం, నాయకుల పట్ల అదే వినయం, ఆప్యాయతను చూపించారు. మీ అందరి అభిమానం, దీవెనలే ఈ స్థాయికి కారణమని చెప్పడం విశేషం. డిప్యూటీ సీఎం అంజద్‌బాషా,మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, కలెక్టర్ విజయరామరాజు, ఎస్పీ సిద్దార్థ్‌కౌశల్, పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డి, ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నప్ప, బలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

గ్రేడ్-1 మున్సిపాలిటీగా పులివెందుల అప్‌గ్రేడ్

పులివెందుల : పులివెందుల మున్సిపాలిటీని గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1గా ప్రభుత్వం అప్‌గ్రేడేషన్ చేసింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. పులివెందుల మున్సిపాలిటీ గత ఐదు సంవత్సరాల ఆదాయ, వ్యయాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకుంది. మున్సిపాలిటీ స్థాయి పెరగడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వివిధ రకాల పథకాల పేరిట నిధుల విడుదల పెరుగుతుంది.

రేపు ముఖాముఖి

కడప రూరల్ : ఈనెల 13వ తేదిన కలెక్టరేట్‌లో కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో దేశ ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్ విధానంలో ముఖాముఖి నిర్వహించనున్నారని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ హెచ్.వెంకటసుబ్బయ్య తెలిపారు. ఈనెల 13వ తేదీ సాయంత్రం 4.00 గంటలకు కేంద్ర పథకాలైన ఎన్ఎస్ఎఫ్‌డీసీ, ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ, ఎన్‌బీసీఎఫ్‌డీసీ తదితర పథకాల లబ్ధిదారులతో ప్రధాని మోదీ స్వరాజ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. అందులో భాగంగా వర్చువల్ విధానం ద్వారా లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమం ఉంటుందని వివరించారు.

దరఖాస్తుల ఆహ్వానం

రాయచోటి టౌన్ : జిల్లా వ్యాప్తంగా ఉన్న కస్తూరిబా గురుకుల పాఠశాలలో 6, 11వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి శివప్రకాష్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 12వ తేది నుంచి ఏప్రిల్ 11వ తేది వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మొత్తం 22 కస్తూరిభా గురుకుల పాఠశాలలో 6, 11వ తరగతిలో ప్రవేశాలు ఉన్నట్లు తెలిపారు. అలాగే 7,8,9వ తరగతిలలో ఖాళీ ఉన్న వాటికి కూడా దరఖాస్తులు స్వీరిస్తున్నట్లు తెలిపారు.అనాథలు, బడి బయటి పిల్లలు, డ్రాపౌట్లు, దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న వారు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, వలస కార్మికులు అర్హులన్నారు. వివరాల కోసం 18004258599 నంబర్లో సంప్రదించాలని కోరారు.

చిత్రలేఖనం పోటీల్లో బంగారు పతకాలు

రామాపురం : మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు విజయవాడలో జరిగిన జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీలలో పది మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించినట్లు ఆర్ట్ మాస్టర్ ఆనంద్‌రాజు, ప్రిన్సిపాల్ వరప్రసాద్ తెలిపారు. ఆదివారం విజయవాడలో డ్రీమ్స్ చిల్డ్రన్స్ ఆర్ట్స్ అకాడమీ, అనంత డైమండ్స్ సంయుక్తంగా జాతీయ స్థాయి పోటీలు నిర్వహించారు. విజయవాడ ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వీరికి పతకాలు బహూకరించారు.

గంగమ్మ జాతర.. జనసంద్రమాయెర !

- అమ్మవారి దర్శనానికి తరలివచ్చిన లక్షలాది మంది భక్తులు
- జాతరలో ప్రత్యేక ఆకర్షణగా చాందినీ బండ్లు
- డీఎస్పీ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు



అమ్మవారి దర్శనానికి క్యూ లైన్‌లో వేచి ఉన్న భక్తులు (ఇన్‌సెట్) చాగలగుట్టపల్లె గంగమ్మ దేవత ఉత్సవ విగ్రహ మూర్తి

లక్కిరెడ్డిపల్లె : రాయలసీమ జిల్లాల్లోనే ప్రసిద్ధిగాంచిన అనంతపురం గంగమ్మ దేవత జాతర సోమవారం వైభవంగా జరిగింది. లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ఆవరణం జనసంద్రమైంది. నలుదిక్కులా గంగమ్మ నామస్మరణ మార్మోగింది. దారులన్నీ అమ్మవారి సన్నిధికే అన్నట్లు వేలాది వాహనాలు జాతర వైపు సాగాయి. గంగమ్మ దేవత కరుణించి కాపాడవమ్మా అంటూ భక్తులు అమ్మ వారిని వేడుకున్నారు.

బాణా సంచా నడుమ జాతరకు చేరిన అమ్మవారు ..

అమ్మ వారి పుట్టినిల్లు అయిన చాగలగుట్టపల్లెలో ఆదివారం రాత్రి నుంచి జాగారం కొనసాగింది. అమావాస్య నాడు అర్ధరాత్రి దాటిన తర్వాత అమ్మవారిని బయటకు తీసుకువచ్చారు. ఆ క్షణం.. ఆ ప్రాంతం గంగమ్మ దేవత నామస్మరణతో మారుమోగిపోయింది.లక్కిరెడ్డిపల్లె సి.ఐ.జీవన్ గంగనాధబాబు, గాలివీడు ఎస్.ఐ.తన సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. అనంతరం ఉత్సవ మూర్తిని వెండి పల్లకిలో తెల్లవారుజామున 3 గంటలకే అప్పలరాజు గారిపల్లె మీదుగా మర్రిచెట్టు మార్గానా జాతరకు చేర్చారు. లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి అమ్మవారికి చాగలగుట్టపల్లెలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు అనంతపురం గంగమ్మ దేవతను దాతల సహకారంతో గంగమ్మ తల్లి సేవాసమితి వారు ప్రత్యేకంగా అలంకరించారు. వేకువ జామునే అమ్మవారికి ఆలయ పూజారులు చెల్లు వంశీయులు సూరి,శ్రీనివాసులు,మునీంద్ర కుటుంబ సభ్యులు అభిషేకాలు, అర్చనలు చేసి అమ్మ వారి దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఆలయ కమిటీ ఛైర్మెన్ మురికినాటి రెడ్డెయ్య,ఆలయ ఈ.ఓ రవీంద్ర రాజు,సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి,ఆలయ సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కుంకుమ, చాందీని బండ్లు...

జాతరలో చాందిని బండ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.వేలాదిగా కాలినడకన జాతరకు తరలివచ్చిన భక్తులు అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.జాతరకు అధిక సంఖ్యలో చాందినీ బండ్లు తరలిరావడంతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరింపజేశాయి.దీంతో పాటు జబర్దస్త్, రేలారే నూలా,చెక్క భజన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

చల్లంగా చూడు తల్లీ
- ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

అనంతపురం గంగమ్మ తల్లీ.. ప్రజలందరినీ చల్లంగా చూడు తల్లీ.. అంటూ వైఎస్సార్ సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి ప్రార్థించారు. జాతర సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.



అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకువెళ్తున్న మోహన్ రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

డీఎస్పీ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు...

డీఎస్పీ.మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులుల గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.క్యూలైన్ల ద్వారా భక్తులకు దర్శనాన్ని కల్పించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేసవి దృష్ట్యా పలువురు దాతలు భక్తులకు మంచి నీటి సౌకర్యం కల్పించడంతో పాటు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు.

ఏకగ్రీవ ఎన్నిక



దంత వైద్యుల సంఘం నూతన కార్యవర్గం

కడప రూరల్ : దంత వైద్య సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా కడపకు చెందిన దంత వైద్యులు డాక్టర్ నిజాముద్దీన్ ఎన్నికయ్యారు. నంద్యాల పట్టణంలో జరిగిన దంత వైద్యుల సంఘం రాష్ట్ర స్థాయి సమావేశంలో ఏకగ్రీవంగా నిజాముద్దీన్‌ను ఎన్నుకున్నారు. అలాగే గౌరవాధ్యక్షులుగా గడ్డం రాజేష్ (కర్నూలు)లు ఎన్నుకున్నారు. తన నియామకానికి సహకరించిన సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన విద్యుత్ సౌకర్యం

రైల్వేకోడూరు : రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు, వ్యవసాయానికి మెరుగైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని బాలిపల్లె వద్ద నూతనంగా నిర్మించిన 33-11కెవి ఉపకేంద్రాన్ని ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, సీఎం సలహాదారులు ధనుంజయరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడి మాట్లాడుతూ ఈ విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటుతో లో వోల్టేజి, బ్రేక్‌డౌన్ లాంటి సమస్యలు లేకుండా పోతాయన్నారు. జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ, చిట్వేలి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సీడీ.నాగేంద్ర, జెడ్పీటీసీ రత్నమ్మ, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లు మలిశెట్టి వెంకటరమణ, ముజీబ్, లింగం లక్ష్మీకరలు, మార్కెట్ కమిటిఛైర్మన్ సుబ్బరామరాజు, వైస్ ఛైర్మన్ ఆదామ్‌సాహెబ్, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, ఉప సర్పంచ్ తోట శివసాయి, అంబటి మురళి, పూర్ణమ్మ, ఆర్‌వి.రమణ, జనార్దన్ రాజు, బండారు మల్లికార్జున పాల్గొన్నారు.



బాలిపల్లె వద్ద విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే

విద్యా, వైద్యానికి సీఎం ప్రాధాన్యం

గాదెల తల్లెంవారిపల్లెలో పాఠశాల భవనాల ప్రారంభోత్సవంలో మంత్రి పెద్దిరెడ్డి



తల్లెంవారిపల్లె సభలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి



పాఠశాల భవనాల శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే

ఓబులవారిపల్లె : దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో విద్యా వైద్య రంగాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం గాదెల పంచాయతీ తల్లెంవారిపల్లె గ్రామంలో జెడ్పీ ఉన్నత పాఠశాల నూతన భవనం ,సచివాలయం రైతుభరోసా కేంద్రాలను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, సీఎం సలహాదారులు ఆర్. ధనుంజయరెడ్డి, కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఎస్పీ కృష్ణారావు ప్రారంభించారు. దాదాపు 24 కోట్ల రూపాయల నిధులతో ఈ అభివృద్ధి పనులు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి మాట్లాడుతు ఈ మారు మూల ప్రాంతాల అభివృద్ధికి సీఎం సలహాదారుడు ధనుంజయరెడ్డి కృషి చేయడం అభినందనీయమని అన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేద విద్యార్థులు కూడా మంచి చదువులు చదవాలనే ఉద్దేశంతో అమ్మవడి, వసతి దివేన, విద్యా దీవెన,గోరుముద్ద, తదితర సంక్షేమ పథకాలకు కోట్లది రూపాయలు ఖర్చు చేస్తున్నారని అన్నారు. నాడు నేడుతో ప్రభుత్వ పాఠశాలలు రూపు రేఖలు మార్చి పేదల పిల్లలు ఇంగ్లీష్ మీడియం విద్యను అందిస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడనికి ప్రతి సారి మోసపూరిత మాటలు అబద్ధాలు చెబుతారని విమర్శించారు. 2014 ఎన్నికల్లో వంద హామీలు ఇచ్చి అధికారంలో వచ్చాక ఒక్కటైనా అమలు చేశాదా అని ప్రశ్నించారు. ఎంపీ మిథున్‌రెడ్డి మాట్లాడుతూ చిన్న వయస్సులోనే ధనుంజయరెడ్డి ముఖ్యమంత్రి సలహాదారుడిగా ఎదగడం .. తన సొంత గ్రామం అభివృద్ధి కోసం కృషి చేయడం హర్షనీయమని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాట ఇస్తే అమలు చేస్తారని, చంద్రబాబు మాట ఇచ్చి మోసం చేస్తాడన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి వచ్చే ఎన్నికల్లో ఎంపీగా తనను ఎమ్మెల్యేగా కొరముట్ల శ్రీనివాసులును గెలిపించాలని కొరారు. ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతు గాదెల తల్లెంవారిపల్లె గ్రామంలో అత్యున్నత ప్రమాణలతో పేదలకు ఉన్నత పాఠశాల నిర్మించడం హర్షనీయమన్నారు. సీఎం సలహాదారు ధనుంజయరెడ్డి ప్రత్యేక నిధులతో తల్లెంవారిపల్లె గ్రామన్ని అభివృద్ధి చేశారని కొనియాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి , మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, సహకారంతో కోట్లాది రూపాయల వ్యయంతో మంగంపేట కాలుష్య గ్రామాల తరలింపు, పునరావాసం కల్పిస్తున్నామన్నా రు. ముఖ్యమంత్రి సలహాదారులు ఆర్. ధనుంజయరెడ్డి మాట్లాడుతు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి సహకారంతో తల్లెంవారిపల్లె గ్రామంలో అభివృద్ధి పనులు చేశామన్నారు. కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతు తను ఓబులవారిపల్లె మండలం ముక్కావారిపల్లెలో చదువుకున్నానని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవడం గర్వంగా భావించాలని విద్యార్థులకు సూచించారు. ఏపీటీడీసీ డైరెక్టర్ సాయికిషోర్‌రెడ్డి , ఎస్పీ కృష్ణరావు, ఏపీ స్కిల్ డెవెలప్‌మెంట్ చైర్మెన్ కొండూరు అజయ్‌రెడ్డి మాట్లాడారు. అంతక ముందు సచివాలయం,రైతు భరోసా కేంద్ర, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల,సిమెంటు రోడ్డును ప్రారంభించారు సినియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, ఆర్‌జేడి రాఘవరెడ్డి, డీఈఓ శివప్రకాష్‌రెడ్డి, ఆర్‌డీఓ మోహన్‌రావు, పుల్లంపేట ఎంపీపీ ముద్దా బాబుల్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల నాగమ్మ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సీడీ నాగేంద్ర, సర్పంచ్‌లు కృష్ణయ్య,ఎన్‌పీ జయపాల్‌రెడ్డి, జరుగు నారాయణరెడ్డి ,మల్లెం ఈశ్వరయ్య, గుంతకల్లు బోర్డు మెంబర్ తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి వైఎస్సార్ సీపీ నాయకులు ఓజీ శ్రీనివాసుల రెడ్డి, చిన్నిరెడ్డి అశోక్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రామకృష్ణయ్య, జెడ్పీటీసీ లక్ష్మీనరసయ్య, తహసీల్దార్ శేషగిరిరావు, మాజీ సర్పంచ్‌లు శ్రీధర్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి పాల్గొన్నారు.

ప్రజల భద్రతకే ఫ్లాగ్ మార్చ్

- జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్
- జిల్లాలోని పలు ప్రాంతాల్లో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు



కేంద్ర సాయుధ బలగాలతో కవాతును నిర్వహిస్తున్న వి.ఎన్.పల్లి ఎస్ఐ వెంకటరెడ్డి

కడప అర్బన్/వీరపునాయునిపల్లి : ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లాలోని పలు ప్రాంతాలలో పోలీసులు కవాతును నిర్వహించారని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు ప్రజలలో భరోసా కల్పించేందుకు, ఎలాంటి అల్లర్లు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతి భద్రతలను కాపాడేందుకు, కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించారన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని కమలాపురం నియోజకవర్గం, వీరపునాయునిపల్లి (జి.ఆర్. పల్లి) పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన మొయిళ్ల చెరువు, పాయసంపల్లిలలో కేంద్ర సాయుధ బలగాలైన 'సశస్త్ర సీమాబల్' సిబ్బందితో కలిసి వి.ఎన్.పల్లి ఎస్ఐ కె. వెంకటరెడ్డి, సిబ్బంది కార్డన్ అండ్ సెర్చ్‌తో పాటు ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో 600 కుటుంబాలు చేరిక

కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి

చింతకొమ్మదిన్నె : కడప నగర పరిధిలోని 16వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జి జిలానీబాషాతోపాటు ఆయన అనుచర వర్గం సుమారు 600 కుటుంబాల వారు డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి ఆధ్వర్యంలో కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిని సాదరంగా వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, టీడీపీ నాయకులు చేస్తున్న అరాచకాలకు విసుకు చెంది ఆ పార్టీ కార్యకర్తలే కాకుండా నాయకులు కూడా వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారన్నారు. రాష్ట్రంలో కుల మతాలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అంది అభివృద్ధి జరగాలంటే తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోమారు ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా ప్రభాకర్ రెడ్డి, కో కన్వీనర్ కళా యాదవ్, మాజీ మండల కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మండల ఎంపీటీసీలు, సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ జగన్ సీఎంగా బాధ్యతలు స్వీకరించాక ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. నెలల తరబడి తిరిగినా లభించని సర్టిఫికెట్లు నేడు జగనన్న సురక్ష ద్వారా సత్వరమే అందుతున్నాయి. సర్కారు బడుల రూపు రేఖలు నాడు–నేడుతో పూర్తిగా మారిపోయాయి. –సాక్షి నెట్‌వర్క్

సొంతింటి కల నెరవేరింది



మాకు సొంత ఇల్లు లేక బాడుగ ఇంట్లో జీవనం గడిపేవాళ్లం. మా పిల్లలను చదివించుకుంటూ బాడుగలు కట్టాలంటే చాలా ఇబ్బందులు పడేవాళ్లం. గత ప్రభుత్వంలో ఇంటి కోసం అర్జీ పెట్టుకున్నా మంజూరు చేయలేదు. సొంత ఇల్లు కట్టుకోవాలంటే స్థలానికి డబ్బులు పెట్టికొని మరలా ఇల్లు ఎప్పుడు కట్టుకోవాలనే చింత ఉండేది. రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన వచ్చాక మాకు సిద్దవటం లోని జగనన్న కాలనీలో ఇల్లు మంజూరు చేశారు. అక్కడ ఇల్లు కట్టుకుంటున్నాము, నాకు సొంత ఇల్లు అనేది ఉండటంతో దిగులు పోయింది. చాలా సంతోషంగా ఉన్నాము.

–షేక్ సల్మా, దిగువపేట, మెయిన్ బజార్, సిద్దవటం

రూపాయి ఖర్చు లేకుండా ధ్రువీకరణ పత్రాలు



రూపాయి ఖర్చు లేకుండా ధ్రువీకరణ పత్రాలు వచ్చాయి. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అవసరమైన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు సచివాలయంలోనే ఇస్తున్నట్లు మా వలంటీర్ చెప్పడంతో దరఖాస్తు చేసుకున్నాను. దరఖాస్తు చేసుకున్న రెండు, మూడు రోజుల్లోనే ధ్రువీకరణ పత్రాలు వచ్చినట్లు వలంటీర్ ద్వారా తెలిసింది. స్థానిక సచివాలయానికి వెళ్లి పత్రాలు తెచ్చుకున్నాము. గతంలో ధ్రువీకరణ పత్రాలు కావాలంటే మండల కేంద్రానికి వెళ్లి రోజుల తరబడి తిరిగితే గాని వచ్చేవి కావు. జగనన్న ప్రభుత్వంలో వలంటీర్ ద్వారా అన్ని పథకాలు ఇంటి వద్దకే వస్తున్నాయి. ధ్రువీకరణ పత్రాలు కూడా ఇంటి వద్దకే రావడంతో మేము ఎప్పుడూ సీఎంకు రుణపడి ఉంటాం.

– మున్నెళ్లిలక్ష్మీదేవి, కాలువపల్లె, గోపవరం మండలం

అరుణాచలానికి ప్రత్యేక సర్వీసులు

కడప కోటిరెడ్డిసర్కిల్ : తమిళనాడులోని అరుణాచల గిరిప్రదక్షిణ కోసం తిరువన్నామలైకి జిల్లాలోని వివిధ డిపోల నుంచి ఈనెల 24వ తేదీన ప్రత్యేక సర్వీసులు నడపనున్నట్లు జిల్లా ప్రజా రవాణాధికారి పొలిమేర గోపాల్‌రెడ్డి తెలిపారు.

- కడప డిపో నుంచి ఉదయం 5.00 గంటలకు రాయచోటి, చిత్తూరు, వేలూరు మీదుగా అరుణాచలానికి సర్వీసు వెళుతుందన్నారు. ఇందులో ఛార్జిగా రూ. 1072 ఉంటుందన్నారు.
- బద్వేలు డిపో నుంచి ఉదయం 7.00 గంటలకు గోల్డెన్ టెంపుల్, కాణిపాకం మీదుగా, మరొక బస్సు ఉదయం 7.00 గంటలకు పెంచలకోన, శ్రీకాళహస్తి, గోల్డెన్ టెంపుల్, కాణిపాకం మీదుగా తిరువన్నామలైకి వెళుతుందన్నారు. ఇందులో చార్జి అల్ట్రా డీలక్స్‌లో రూ. 1566, సూపర్ లగ్జరీలో రూ. 1475గా నిర్ణయించారన్నారు.
- మైదుకూరు డిపో నుంచి ఉదయం 6.00 గంటలకు పోరుమామిళ్ల నుంచి మైదుకూరు, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ మీదుగా, మరొక బస్సు సాయంత్రం 6.00 గంటలకు బయలుదేరి కడప మీదుగా తిరువన్నామలైకి చేరుతుందన్నారు. వీటిలో రూ. 1414, మరొక బస్సులో రూ. 1214గా టిక్కెట్ నిర్ణయించారన్నారు.
- ప్రొద్దుటూరు డిపో నుంచి ఉదయం 10.30 గంటలకు మైదుకూరు, కడప మీదుగా తిరువన్నామలైకి వెళుతుందన్నారు. రూ. 1273 ఛార్జి అన్నారు.
- జమ్మలమడుగు డిపో నుంచి రాత్రి 8.00 గంటలకు ప్రొద్దుటూరు, మైదుకూరు, కడప మీదుగా తిరువన్నామలైకి సర్వీసు ఉంటుందన్నారు. ఇందులో రూ. 1352గా టిక్కెట్ నిర్ణయించామన్నారు.
- పులివెందుల డిపో నుంచి ఉదయం 7.00 గంటలకు పీలేరు, గోల్డెన్ టెంపుల్ మీదుగా అరుణాచలానికి బస్సు వెళుతుందన్నారు. ఇందులో రూ. 1242గా చార్జి ఉంటుందన్నారు.

ముగిసిన బాడీబిల్డింగ్ పోటీలు

- మిస్టర్ రాయలసీమగా గౌస్‌బాషా
- అభినందించిన ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా



షంషీరుద్దీన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉప ముఖ్యమంత్రి తదితరులు

కడప స్పోర్ట్స్ : కడప నగరంలోని నేక్‌నామ్ కళాక్షేత్రంలో నిర్వహించిన షంషీరుద్దీన్ స్మారక 1వ రాయలసీమస్థాయి బాడీబిల్డింగ్ పోటీలు ఆదివారం రాత్రి వరకు కొనసాగాయి. మిస్టర్ రాయలసీమ టైటిల్‌ను అన్నమయ్య జిల్లాకు చెందిన ఎస్. గౌస్‌బాషా గెలుచుకున్నారు. రన్నరప్‌గా కర్నూలుకు చెందిన పి.వెంకటేశ్వర్లు నిలిచారు. అంతకు మునుపు నిర్వహించిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజద్‌బాషా పాల్గొని షంషీరుద్దీన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లాలో బాడీబిల్డింగ్ అంటే గుర్తుకు వచ్చేపేరు షంషీరుద్దీన్ అన్నారు.

కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ సొహెల్, ఎస్ఎండీ షఫీ, తోటకృష్ణ, సుభాన్‌బాషా, విశ్రాంత డీఎస్‌డీఓ బాషామొహిద్దీన్, న్యూ ఆంధ్రా బాడీబిల్డింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌కుమార్, ప్రధాన కార్యదర్శి న్యామతుల్లా, జిల్లా అధ్యక్షుడు తారిఖ్‌అలీ, ఉపాధ్యక్షుడు అన్సర్‌అలీ, ఏపీ బాడీబిల్డింగ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. యూనుస్‌బాషా, అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

కేజీబీవీల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

వైవీయూ : వైఎస్ఆర్ జిల్లాలోని 17 కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) 2024–25 విద్యాసంవత్సరానికి 6వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ ఎం.అనూరాధా, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసీ ఎ. ప్రభాకర్‌రెడ్డి సంయుక్త ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా 36 మండలాల్లో ఉన్న 17 కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో 6వ తరగతిలో 680, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 680 సీట్లు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా 7వ తరగతిలో 19, 8వ తరగతిలో 15, 9వ తరగతిలో 24 ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 12వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఏపీకేజీబీవీ.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కమలాపురం టీడీపీలో ముదిరిన వర్గ పోరు

- ఇరు వర్గాల మధ్య ఘర్షణ
- టీడీపీ ఇన్‌చార్జి పుత్తా వర్గీయుల దాడిలో గాయపడిన టీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి సాయినాథ శర్మ

వల్లూరు : కమలాపురం నియోజకవర్గ టీడీపీలో వర్గపోరు ముదిరి పాకాన పడింది. పరిస్థితులు దాడులు చేసుకునే స్థాయికి చేరాయి. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డితో టీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీభట్ల సాయినాథశర్మ గత కొంత కాలంగా విభేదిస్తూ వస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పని చేసిన వారిరువురి మధ్య ఇటీవల పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే స్థాయికి విభేదాలు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో గత కొంత కాలంగా సాయినాథ శర్మ టీడీపీలో ప్రత్యేక వర్గంగా కొనసాగుతున్నారు. కమలాపురం అసెంబ్లీ స్థానానికి టీడీపీ అభ్యర్థిగా తాను కూడా పోటీకి సిద్ధంగా ఉన్నానంటూ పలుమార్లు సంకేతాలు ఇస్తూ వచ్చారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కమలాపురం మండలంలోని పెద్దచెప్పలిలో త్వరలో తన అనుచరులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించేందుకు ఆయన ఏర్పాట్లు సిద్ధం చేసుకున్నారు. ఈ తరుణంలో ఆదివారం సాయినాథ శర్మకు చెందిన కొందరు ముఖ్య అనుచరులను పుత్తా వర్గీయులు వాహనాల్లో దౌర్జన్యంగా తీసుకెళ్లి శర్మ వర్గంలో ఉండొద్దని, పుత్తా వర్గంలో చేరాలని హుకుం జారీ చేయడమే కాక వారిలో కొందరిపై దాడి చేసినట్లు తెలిసింది. దీంతో బాధిత కుటుంబాల నుంచి సమాచారం అందుకున్న సాయినాథశర్మ తన అనుచరులతో పెద్దచెప్పలికి చేరుకున్నారు. అదే సమయంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి తనయుడు పుత్తా చైతన్య రెడ్డి తన అనుచరులతో అక్కడికి చేరుకున్నారు. ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సాయినాథ శర్మ, పుత్తా చైతన్యరెడ్డి వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. కర్రలు, రాళ్లతో దాడి చేయడంతో సాయినాథశర్మకు స్వల్ప గాయాలు కావడంతో పాటు అతని వర్గానికి చెందిన మణికంఠ శర్మ, వెంకటేశ్వర్‌రెడ్డి, శివక్రిష్ణారెడ్డి, శ్రీనివాసులరెడ్డికి గాయాలయ్యాయి. అలాగే పుత్తా చెతన్యరెడ్డి వర్గంలో భాస్కర్ రెడ్డికి గాయాలయ్యాయి.

సమాచారం అందుకున్న ఎస్ఐ హృషికేశ్వర్ రెడ్డి తన సిబ్బందితో అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. అనంతరం ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు సాయినాథశర్మతో పాటు అతని వర్గానికి చెందిన కొంత మందిపై, పుత్తా చైతన్యరెడ్డితో పాటు అతని వర్గానికి చెందిన కొంత మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

కమలాపురం: కమలాపురం నియోజకవర్గంలో టీడీపీ నాయకులు ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, ఇది ఉత్తర కొరియానో, బీహారో కాదని, ఏపీ అని, రాష్ట్రంలో ఎక్కడా లేని నీచ సంస్కృతి ఇక్కడ ఉందని టీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి సాయినాథ శర్మ ధ్వజమెత్తారు. సోమవారం ఆయన తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి రౌడీలుగా చెప్పుకుంటున్న ఐదుగురు ఆదివారం తన అనుచరులైన నాగరాజు, ప్రసాద్, సురేష్, ఎంపీటీసీ నాగరాజాచారిలను పెద్దాయన పిలుస్తున్నాడని బలవంతంగా ఈడ్చుకొని తమ వాహనాల్లో తీసుకెళ్లారన్నారు. అక్కడ స్వయంగా పుత్తానే వారిపై భౌతిక దాడులకు పాల్పడ్డాడన్నారు ప్రశాంతమైన పెద్దచెప్పలి గ్రామంలో భయానక వాతావరణం సృష్టించారని మండిపడ్డారు. పెద్దచెప్పలి, కొండాయపల్లెలో తనకు చాలా మంది ఆత్మీయులు ఉన్నారని, వారితో సమావేశం నిర్వహించుకోవాలని తాను ఏర్పాట్లు చేసుకుంటుంటే ఇది నచ్చక వారు ఇలా దాడులకు దిగటం సరికాదన్నారు.

ఆత్మహత్యకు యత్నించిన రైతు మృతి

పెండ్లిమర్రి : ఆత్మహత్యకు యత్నించిన మండలంలోని ఎనుగువారిపల్లె గ్రామానికి చెందిన వై.చెండ్రాయుడు (61) అనే రైతు సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. స్థానికులు, పోలీసుల కథనం మేరకు... చెండ్రాయుడు అప్పుల బాధ తాళలేక ఈనెల 6వతేదీ రాత్రి పొలం వద్ద విష ద్రావణం తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం కడప ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషయంగా ఉండడంతో తిరుపతికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి తిరిగి కడప రిమ్స్‌కు తీసుకువచ్చారు. రిమ్స్‌లో సోమవారం తెల్లవారుజాయున మృతి చెందాడు. మృతునికి 2.50 ఎకరాల పొలం ఉంది. పంటలకు, కుమార్తెల పెళ్లిళ్లకు దాదాపు రూ.15 లక్షల పైగా అప్పులు అయ్యాయి. వాటిని తీర్చలేక ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సునీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

డ్రిప్ పైపులు, మామిడిచెట్లు దగ్ధం

పోరుమామిళ్ల : మండలంలోని పుల్లివీడుకు చెందిన అవుటాల లక్ష్మీదేవికి చెందిన 3 ఎకరాల పండ్లతోటలో సోమవారం సాయంత్రం అగ్ని ప్రమాదం జరిగింది. డ్రిప్ పైపులు, మామిడిచెట్లు కాలిపోయాయి. మోటార్ దగ్గర నుంచి వేసిన డ్రిప్ పైపులు అగ్నికి ఆహుతయ్యాయి. విపరీతమైన ఎండల కారణంగా పొలంలో గడ్డి ఎండిపోయి మంటలేస్తూనే పొలమంతా వ్యాపించింది. మంటల్లో మామిడి చెట్లు, పాక్షికంగా నిమ్మచెట్లు దగ్ధమయ్యాయి. ప్రమాద కారణం, నష్టం వివరాలు తెలియాల్సి ఉంది.

రైల్వే ప్లాట్‌ఫాంపై ఆత్మహత్య

ముద్దనూరు : స్థానిక రైల్వేస్టేషన్‌లోని 1వ ప్లాట్‌ఫాంపై సోమవారం సాయంత్రం ప్రసన్న బాలాజీ(37) అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎర్రగుంట్ల రైల్వే హెడ్‌కానిస్టేబుల్ రాజారాంరెడ్డి సమాచారం మేరకు మచిలీపట్నానికి చెందిన బాలాజీ స్థానిక పాతవీధిలో నివాసముంటున్నాడు. అతని భార్య ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తోంది. కుటుంబ సమస్యల కారణంగా పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

తిరుగుబాటుతోనే బహుజనుల అభివృద్ధి

ప్రొద్దుటూరు క్రైం : తిరుగుబాటు చేయడం ద్వారానే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధిని సాధించుకోవచ్చని భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ తెలిపారు. ప్రొద్దుటూరులోని టీటీడీ కల్యాణమండపంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన బహుజనుల ధర్మ పోరాట సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయ పార్టీలన్నీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని చెప్పారు. ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా 70 శాతం ఉన్న బహుజనుల ఓట్లు అవసరమన్నారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరి కరుణాకర్ యాదవ్ మాట్లాడుతూ అగ్రవర్ణాల ఆధిపత్యంతో బహుజనులు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. మల్లేల భాస్కర్‌తో పాటు బీసీవై పార్టీకి చెందిన పలు నియోజకవర్గాల ప్రతినిధులు నర్సయ్య, డేవిడ్, మధుసూదన్, సుగుణమ్మ, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ప్రతి వాహనానికి హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్ తప్పనిసరి

కడప వైఎస్ఆర్ సర్కిల్ : ప్రతి వాహనానికి హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్ తప్పనిసరి అని జిల్లా ఉపరవాణా శాఖ కమిషనర్ ఈ.మీరా ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం నగర శివార్లలోని ఊటుకూరు జిల్లా ఉప రవాణా శాఖ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాత వాహనాలకు హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్లను బిగించుకోవాలని సూచించారు. వాహన యజమానులు సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మ్యానుఫ్యాక్చరర్స్ వెబ్ సైట్‌లో తమ వాహనం నంబర్ పై హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్ ను బుక్ చేసుకోవాలన్నారు.

యువతి అదృశ్యం

చాపాడు : చాపాడు మండల పరిధిలోని చెండ్లూరు గ్రామానికి చెందిన బీటెక్ ఈఈఈ చదువుతున్న యువతి రెండు రోజులుగా కనిపించడం లేదని తల్లిదండ్రులు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. యువతి తల్లిదండ్రులు ఆదివారం పొలం వద్దకు వెళ్లి వచ్చే సరికి ఇంటి దగ్గర తమ కూతురు కనిపించకపోవడంతో గ్రామంలో ఆరా తీశారు. అనంతరం ఇంటిలో వారు వెతకగా లెటర్ కనిపించింది. ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్న రాజుపాళెం మండలం సోమాపురం గ్రామానికి చెందిన శివ అనే వివాహితుడితో వెళుతున్నట్లు లెటర్‌లో ఉంది. దీంతో వారు తమ కుమార్తె ఆచూకీ తెలపాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



ఆర్అండ్‌బీ అతిథి గృహాన్ని ప్రారంభిస్తున్న ఓఎస్‌డీ

వేంపల్లె : విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేసిందని పాడా ఓఎస్‌డీ అనిల్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వేంపల్లె పట్టణంలో సుమారు రూ.14కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎం.రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుళరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రీలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ పులివెందుల తర్వాత వేంపల్లె మండలానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. హజ్ కమిటీ చైర్మన్ గౌస్‌లాజం, డైరెక్టర్ మునీర్, సివిల్ సప్లై డైరెక్టర్ షబ్బీర్, ఏపీఎండీసీ డైరెక్టర్ సల్మా, మార్కెట్‌కమిటీ చైర్మన్ చిన్నప్ప, మాజీ జెడ్పీటీసీ ఎస్.ఎఫ్.బాషా, మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ సాదక్‌వలి, యూత్ కన్వీనర్ రవి శంకర్‌గౌడ్, షాదీఖాన కమిటీ చైర్మన్ షేక్షావలి, వృషభాచలేశ్వరస్వామి చైర్మన్ వెంకటేశ్, మాజీ గండి చైర్మన్ రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు పురపాలక సంఘము

(బహిరంగ వేలం ప్రకటన)

ఆర్.సి.నెం.1961/2019-ఏ1 తేది: 11.03.20224

2024-25 సంవత్సరం అనగా తేది 01.04.2024 నుండి 31.03.2025 వరకు ఈ పురపాలక సంఘమునకు సంబంధించిన మునిసిపల్ గ్రౌండ్ నందు గల తాత్కాలిక దిన కూరగాయల మార్కెట్లు & వాహనాల పార్కింగ్ నందు రుసుములు వసూలు చేసుకొను గుత్త హక్కులై తేది.17.02.2024న వాయిదా పడిన బహిరంగ వేలము తేది.18.03.2024 సోమవారం ఉదయము 11.00 ల నుండి మునిసిపల్ కార్యాలయము నందు జరుపబడును. బహిరంగ వేలములో పాల్గొను పాటాదారులు వై.యస్.ఆర్.జిల్లా అసాధారణ గజెట్ నెం.11/2024, తేది.10.01.2024 నందు గల నియమ నిబంధనల మేరకు వేల పాటలో పాల్గొనవలెను.

వేలంలో పాల్గొను పాటాదారులు ఈ క్రింద తెలిపిన వేలము ధరావత్తు సాల్వెన్సీ ధృవపత్రమునకు ఆధార్ కార్డు జతచేసి వేలము పాటకు ముందుగా సమర్పించవలెను.

వ.నెం.	గుత్త వివరములు	వేలమునకు ముందు చెల్లించవలసిన ధరావత్తు (రూపాయలలో)	కమీషనరు/మండల రెవెన్యూ అధికారి సాల్వెన్సీ గారిచే జారీ చేయ బడిన ధ్రువ పత్రం (రూపాయలలో)	గుత్త కాలము
1	2	3	4	5
1	దినకూరగాయల మార్కెట్లు & వాహనాల పార్కింగ్	10,00,000/-	3,00,000/-	01.04.2024 నుండి 31.03.2025 వరకు

మిగతా వివరములకు మునిసిపల్ ఆఫీసు పనివేళలలో రెవిన్యూ సెక్షన్‌లో తెలుసుకోన వచ్చును.

ఇట్లు... కమీషనరు , ప్రొద్దుటూరు పురపాలక సంఘము